TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 211 | బుధవారం 20 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

## ఎల్ఐసి వెబ్‌సైట్ హోమ్ పేజీపై స్టాలిన్ ఖండన



**విల్లివాకం న్యూస్:** ఎల్ఐసి వెబ్‌సైట్ హోమ్ పేజీ మొత్తాన్ని హిందీ భాషలోకి మార్చడంతో కస్టమర్లు షాక్ అయ్యారు. దీంతో వెబ్‌సైట్‌లోని భాషను ఎంచుకోవడం కష్టంగా మారింది. వెబ్‌సైట్ భాషను ఇంగ్లీషులోకి మార్చుకోలేక చాలా మంది బాధపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఇంగ్లీష్ భాషను ఎంపిక చేయలేక పోవడంతో వెంటనే సరిచేయాలన్న డిమాండ్ వచ్చింది. దాని గురించి ముఖ్యమంత్రి ఎమ్ కే స్టాలిన్ తన ఎక్స్ సైట్ పోస్ట్‌లో, ఎల్ఐసీ వెబ్‌సైట్ హిందీని విధించే ప్రచార సాధనంగా తగ్గించబడింది. ఇంగ్లీషును ఎంపిక చేసుకునే ఎంపిక కూడా హిందీలో చూపబడింది! ఇది బలవంతపు సాంస్కృతిక మరియు భాషాపరమైన విధింపు తప్ప మరొకటి కాదు, భారతదేశ వైవిధ్యాన్ని తుంగలో తొక్కి, ఎల్ఐసి వెబ్‌సైట్ హోమ్ పేజీని హిందీ భాషలో రూపొందించారు. మెజారిటీ కంట్రిబ్యూటర్లను మోసం చేయడానికి మీకు ఎంత ధైర్యం? ఈ భాషా దౌర్జన్యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అని ఆయన అన్నారు.

## ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు



**అమరావతి:** ప్రజారోగ్య పరిరక్షణ, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం ఒక్కో గ్రామానికి రూ.4 లక్షలు చొప్పున ఖర్చు చేసి ఉంటే ప్రజలకు రక్షిత తాగు నీరు అంది ఉండేదని అభిప్రాయపడ్డారు. అలా చేయకపోవడం వల్లే రంగు మారిన నీరు కుళాయిల ద్వారా సరఫరా అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇటీవల పల్లె పండుగ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన నియోజకవర్గంలో రంగు మారిన నీటి సమస్యను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాలతో అధికారులు నీటి పరీక్షలు నిర్వహించి రూ.3 కోట్లతో గ్రామాల్లో ఫిల్టర్ బెడ్స్ మార్చారు. మంగళవారం రాత్రి క్యాంప్ కార్యాలయంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ విషయాన్ని అధికారులు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో నీటి సరఫరాకు సంబంధించి ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడొద్దని అధికారులకు సూచించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎప్పటికప్పుడు నిర్వహణ పనులు చేపట్టాలన్నారు.



## పోలవరం పూర్తయితే కరవుకు చెక్ పెట్టినట్లే

**అమరావతి:** పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి సంరక్షణకు చర్యలు తీసుకుందామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.


"పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం. ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశాం. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేశాం. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం మేర పూర్తి చేశాం. 28 సార్లు ప్రత్యక్షంగా ప్రజెక్టును సందర్శించాను. 80 సార్లకుపైగా ప్రాజెక్టుపై వర్చువల్‌గా సమీక్షించాను. తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేది.

మాపై కక్షతో పోలవరం ప్రాజెక్టు ఆపేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. మూర?త్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ఆపేసింది. 2014-19 మధ్య మేం కష్టపడితే.. వైకాపా ప్రభుత్వం వచ్చి నాశనం చేసింది. తొందరపాటు తగదని కేంద్ర సంస్థ చెప్పినా.. గత ప్రభుత్వం వినలేదు. సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ఒక వ్యక్తి దుర్మార్గపు ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ. వేల కోట్లు నష్టం వాటిల్లింది. కేవలం 3.08 శాతం పనులు మాత్రమే చేసింది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా. అర పర్సెంటా అని అవహేళన చేశారు.

రాయలసీమలో ఎక్కడ చూసినా తెదేపా ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఉన్నాయి. పోలవరం ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుంది. 2014-19 మధ్య ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం కేవలం రూ.4,099 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టుకు రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభం కానుంది. 2026 మార్చిలోపు డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## చంద్రబాబు వినూత్న ఆలోచన

**అమరావతి:** రహదారుల నిర్వహణపై వినూత్నం గా ఆలోచించానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ అప్పగించే యోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. "ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులపై లక్షలాది గుంతలు ఏర్పడ్డాయి. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగుతున్నాయి. జనవరిలో పండుగల సందర్భం గా రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదారులు కనిపించాలనే ఉద్దేశంతో.. దృఢ సంకల్పంతో ముందుకుపోతున్నాం. మన దగ్గర డబ్బుల్లేవు.. ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుంది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో ఉన్న రోడ్ల నిర్వహణ జాతీయ రహదారుల మాదిరిగా టెండరు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి ఇస్తాం. గ్రామం నుంచి మండల కేంద్రానికి ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మిగిలిన చోట్ల టోల్ ఉంటుంది.. అది కూడా బస్సులు, కార్లు, లారీలకు మాత్రమే యూజర్ ఛార్జి ఉటుంది. ఈ విధానం బాగుంటుందని సభ్యులంతా భావిస్తే ప్రయోగాత్మకంగా గోదావరి జిల్లాల్లో అమలు చేద్దాం" అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు.



# ఎంత మంది పిల్లలున్నా పోటీ చేయొచ్చు

**అమరావతి:** ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు రాష్ట్ర శాసన సభ సోమవారం ఆమోదం తెలిపింది. దీంతోపాటు మరో నాలుగు బిల్లులను కూడా ఆమోదించింది. ఒక బిల్లు వాయిదా పడింది. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హత కల్పించే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టాల సవరణ బిల్లు 2024 బిల్లును పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లును మంత్రి నారాయణ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ.. గతంలో జరిగిన చట్ట సవరణల ప్రకారం ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చెప్పారు. అయితే, గత మూడు దశాబ్దాలలో జనాభా నియంత్రణ చర్యలతో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు బాగా తగ్గిపోయిందన్నారు. మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జనాభాను పెంపొందించాల్సిన అవసరం ఉందన్న ఉద్దేశంతోనే చట్టంలో సవరణలు చేసినట్లు వివరించారు. గతంలో ఆ చట్టాల్లో చేసిన




సవరణలకు సంబంధించిన సెక్షన్లను తొలగిస్తూ చేసిన చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై అధికార కూటమి శాసన సభ్యులే పలువురు పెదవి విరిచారు. చట్ట సవరణ చేసినప్పటికీ, ప్రస్తుత కుటుంబ పరిస్థితుల దృష్ట్యా సంతానోత్పత్తి పెరగకపోవచ్చునని, పైగా సంక్షేమ పథకాలు ఆ కుటుంబాలకు అందవని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ పరంగా ఆలోచిస్తే ఈ సవరణ సంతానోత్పత్తి రేటు వృద్ధికి దోహద పడదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అభిప్రాయపడ్డారు. జననీ సురక్ష పథకం ఒక్కరికే వర్తిస్తుందని, ఇద్దరు పుడితే ఆ పథకం వర్తించదని చెప్పారు. ఇటువంటి నిబంధనలు ఉన్నన్ని రోజులూ సంతానోత్పత్తి రేటు పెరగదని స్పష్టం చేశారు. కుటుంబాలను ఆదుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలైన రోజే సంతానోత్పత్తి రేటు పెరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో యువత పెరగడానికి ఈ సవరణ తోడ్పడుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి అన్నారు.

వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రవేశపెట్టిన మూడు బిల్లులను శాసన సభ ఆమోదించింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సిఫార్సు మేరకు మూగ, చెవిటి, కుష్టు పదాలను తొలగిస్తూ ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సవరణ బిల్లు-2024ను సభ ఆమోదించింది. ఆయా సమస్యలున్న వారికి విశ్వవిద్యాలయం ఈసీ సభ్యులుగా అవకాశం కల్పించేలా చట్ట సవరణ చేసినట్లు మంత్రి చెప్పారు. అదే విధంగా ఈ మూడు పదాలను తొలగిస్తూ ఏపీ ఆయుష్, హోమియోపతిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్, ఏపీ మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లులనూ సభ ఆమోదించింది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన ఏపీ కో-ఆపరేటివ్ సొసైటీస్ సవరణ బిల్లు -2024కు కూడా సభ ఆమోదం తెలిపింది. రెవెన్యూ శాఖ మంత్రి అభ్యర్థన మేరకు ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్-2024ను మరో రోజుకు వాయిదా వేసినట్టు స్పీకర్ ప్రకటించారు.




# శ్రీశంకర టీవీ రెండు కొత్త సిరీస్‌ల విడుదల



**విల్లివాకం న్యూస్:** శ్రీ శంకర టీవీ ఇద్దరు దిగ్గజ ఆధ్యాత్మిక నాయకులపై రెండు కొత్త సిరీస్‌లను విడుదల చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఈ రెండు సీరీస్‌లకు బాంబే చాణక్య దర్శకత్వం వహించారు. గత ఏడాది జనవరిలో ప్రసారమైన కంచి మహాపెరియవ సిరీస్ విజయవంతమైన నేపథ్యంలో, 'పెరియవ - సీజన్ 2' శనివారం, డిసెంబర్ 7, 2024న ప్రీమియర్‌గా ప్రదర్శించ బడుతోంది. అదేవిధంగా, వారి జీవితం ఆధారంగా 'మహర్షి' అనే కొత్త సిరీస్ భగవాన్ రమణ మహర్షి, డిసెంబర్ 8, 2024 ఆదివారం నాడు రంగప్రవేశం చేయనున్నారు. శ్రీ శంకర టీవీ మేనేజింగ్ డైరెక్టర్ కె. శ్రీరామ్ మాట్లాడుతూ శ్రీ శంకర టీవీ ప్రధాన లక్ష్యం భారతదేశం యొక్క గొప్ప ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని యువ తరానికి అందజేయడం అన్నారు. ఈ రెండు ధారావాహికలు ఈ ఆధ్యాత్మిక నాయకుల లోతైన బోధనలు మరియు జీవితాలను నేటి యువత రానికి తెలియజేస్తాయి అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రేవతి శంకరన్ నిర్వహించారు. గాయకులు అర్ పి శ్రవణ్ మరియు జనని కామాక్షి 'మహర్షి' సిరీస్ యొక్క థీమ్ సాంగ్‌ను ప్రదర్శించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. దర్శకుడు బాంబే చాణక్య మాట్లాడుతూ ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక చిహ్నాలపై ఈ సిరీస్‌లను రూపొందించడం నా జీవితంలో ఒక ఆశీర్వాదం. ఇది నాకు పరివర్తనాత్మక ఆధ్యాత్మిక అనుభవాలను కూడా అందించిందని కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా తుగ్లక్ ఎడిటర్ గురుమూర్తి విచ్చేసారు. విశిష్ట అతిథులుగా ఆడిటర్ జె. బాలసు బ్రమణియన్, రమణాశ్రమం ట్రస్ట్ నుండి ఎస్. కృష్ణన్, శ్రీ శంకర టివి ఎండి కె శ్రీరామ్, శ్రీ శంకర టివి డైరెక్టర్ సోనియా రాందాస్ నాయక్ మరియు ఆర్టిస్ట్ మణియం సెల్వం పాల్గొన్నారు. ముఖ్య అతిథి తుగ్లక్ ఎడిటర్ గురుమూర్తి ప్రసంగిస్తూ ఆధ్యాత్మికత ప్రపంచానికి మార్గదర్శకంగా పనిచేస్తుంది, అది మన దేశంలో మాత్రమే అభివృద్ధి చెందింది. మన సమాజం మరియు సంస్కృతిని కాపాడుకోవడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. భగవాన్ రమణ మహర్షి మరియు కంచి మహాపెరియవ పూర్తి పాత్రలో వేదికపై కనిపించారు, ప్రేక్షకులు ఇద్దరు ఆధ్యాత్మిక నాయకులను ఒకే వేదికపై చూసినప్పుడు మరపురాని అనుభూతికి లోనయ్యారు.

# ధన్వంతరి పీఠంలో 1008 శంక తీర్థ అభిషేక పూజలు





**వేలూరు న్యూస్:** రాణిపేట జిల్లా వాలాజ సమీపంలోని ధన్వంతరి ఆరోగ్య పీఠంలో పీఠాధిపతి. మురళీధర స్వామిజీ అధ్వర్యంలో లోక క్షేమం కోరుతూ 1,008 శంక తీర్థ అభిషేక పూజలుజరిగింది. ఈనెల 22,23 వ తేదిన కాల బైరవర్ జయంతిని పురష్కరించుకొని వెయ్యి కిలోలవీభూది అభిషేక పూజలు నిర్వహించను న్నారు. దీంతో ముందుస్తుగా పీఠంలోని శివన్ సన్నదిలోవేద పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పాలంకరణలు చేశారు. అనంతరం దీపారధన పూజలు చేసి శంకాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి శంక అభిషేక పూజలు చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

# వేలూరు, తిరువణ్ణామలైలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**వేలూరు న్యూస్:** వేలూరు, తిరువణ్ణామలై జిల్లాలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107 వ జయంతిదినోత్సవాన్ని మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జరుపుకున్నారు. ముందుగా వేలూరు అన్నా రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి వాహీద్ బాషా అధ్యక్షతన అద్యక్షులు టీకా రామన్, ఎస్సీఎసీవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్తరంజన్, జిల్లా ఉపాద్యక్షులు పీపీ చంద్రప్రకాష్ జిల్లా ప్రధాన కార్యదర్శి అగస్టిన్రావ్, తదితరులు కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకొనిఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ కాట్పాడి తూర్పు డివిజన్ కార్యదర్శి తిరువలం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోటీలలో విజేతలకు నగదు బహుమతులు

**విల్లివాకం న్యూస్:** 324 ఎం సౌత్ సిటీ అధ్యక్షురాలు డాక్టర్ ఏవి శివకుమారి ప్రతినెల చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈనెల తను చదువుకున్న జార్జి టౌన్ లోని కేటీసిటీ హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థులను ప్రోత్సహించే విధంగా వృత్తి విద్యలైన క్రాఫ్ట్, డ్రాయింగ్, స్కిల్ డెవలప్మెంట్, పాటలు మరియు నృత్యాలలో పిల్లలకు కాంపిటీషన్స్ నిర్వహించి వారిలో మొదటి, రెండవ బహుమతిగా క్యాష్ అవార్డులను అందజేయడం జరిగింది. దానికి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనిలా మరియు వృత్తి నైపుణ్యాల ఉపాధ్యాయురాళ్లు సహకరించారు.

# నెమ్మేలి డిశాలినేషన్ ప్లాంట్‌లో కేంద్ర ఫైనాన్స్ కమిటీ తనిఖీ



**అన్నా నగర్ న్యూస్:** 16వ ఆర్థిక సంఘం సెక్రటరీ రివాత్విక్ పాండే నేతృత్వంలో 12 మంది సభ్యుల బృందం 4 రోజుల పర్యటన కోసం ఢిల్లీ నుండి తమిళనాడుకు వచ్చింది. బృందం మామల్లపురం సమీపంలోని నెమ్మేలిలో 15 కోట్ల లీటర్ల సామర్థ్య మున్న సముద్రపు నీటి డీశాలినేషన్ ప్లాంట్‌ను పరిశీలించింది. ఈ సందర్భంగా ప్లాంట్ కార్యకలా పాలు, ఉత్పత్తి గురించి అధికారులను ప్రశ్నించారు. Tamil నాడు ప్రభుత్వం తరఫున, 16వ ఆర్థిక సంఘానికి నిధుల పెంపుపై వినతులు సమర్పించ నున్నారు. 16వ ఆర్థిక సంఘం అక్టోబర్ 31, 2025 నాటికి తన సిఫార్సులను సమర్పించి, ఏప్రిల్ 1, 2026 నుండి నిధులు అందజేయనుంది.






# ఘనంగా ఒక్కరోజు పాస్టర్ సెమినార్

**విల్లివాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, సింగరాయకొండ శివరామిరెడ్డి హాస్పిటల్ రోడ్డు, సుందర్ నగర్‌లో గల ఇమ్మానియేల్ ప్రార్థన మందిరంలో 'ఒక్కరోజు పాస్టర్ సెమినార్' ఘనంగా జరిగింది. ఇందులో వాక్యోపదేశకులు రెవ.అరుణ్ పాల్, రెవ.ఎంపీ బాబురావు, రెవ.కె.భాస్కర్, సువార్త గాయకులు బ్రదర్ కె.టోనీ ప్రకాష్ పాల్గొన్నారు. దేవుని సేవకుల సదస్సులో మొదటిగా వాక్య సందేశం అందించిన దైవజనులు రెవ.అరుణ్ పాల్ దేవుని మాటలను అందించారు. ఈ సభను జరిపించిన దైవజనులు రెవ.ఎంపీ బాబురావు ఏసుక్రీస్తు రెండవ రాకడ ప్రవచన కార్యక్రమం గురించి అద్భుతమైన రీతిలో దేవుని సేవకులకు వివరించారు. దేవుని రాకడ అతి సమీపంలోనే ఉందనే విషయం గురించి చెబుతున్నప్పుడు




సేవకులు కరతాళ ధ్వనులు చేశారు. సువార్త గాయకులు బ్రదర్ టోనీ ప్రకాష్ తన మధురమైన స్వరంతో ఆరాధనలో అందరినీ నడిపించారు. ఈ పాస్టర్ సెమినార్ కు వచ్చిన ప్రతి దేవుని సేవకునికి పేరుపేరునా పాస్టర్ ఎంపీ బాబురావు హృదయపూర్వక వందనాలు తెలిపారు.

## అక్రమ కుళాయి కనెక్షన్లు క్రమబద్ధీకరించుకోండి



**అన్నమయ్య జిల్లా న్యూస్:** అంగళ్లులో ఉన్న అక్రమ నీటి కుళాయి కనెక్షన్లను వినియోగదారులు వెంటనే క్రమబద్ధీకరించు కోవాలని ఆగ్రామ కార్యదర్శి టి.ఉదయ్ కుమార్ కోరారు. అక్రమ నీటి వినియోగం సరికాదన్నారు. పంచాయతీ ఆదాయా నికి గండి కొట్టడమే అవుతుందన్నారు. ఇప్పటికే ఇలాంటి అక్రమ కుళాయి కనెక్షన్లు గుర్తించడం జరిగిందన్నారు. నిర్ణీత డిపాజిట్టు చెల్లించి వెంటనే రెగ్యులర్ చేసుకోకపోతే వాటిని నిర్ధాక్షిణ్యంగా తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతి లేని అక్రమ కుళాయిలను పది రోజుల్లోగా క్రమబద్ధీకరించుకోవాలన్నారు.

# పాఠశాల చిన్నారులకు యూనిఫారాల ప్రదానం



**విల్లివాకం న్యూస్:** తిరువళ్లూరు జిల్లా, పలవేర్కాడు పక్కన ఉన్న ధోని రేవు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నడుస్తోంది. సుమారు వందేళ్ల చరిత్ర ఉన్న ఈ పాఠశాలలో 40 మంది పిల్లలు చదువుతున్నారు. కాగా ప్రైవేట్ పాఠశాలలపై మోజుతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది వైవిధ్యమైన నిర్మాణాన్ని రూపొందించి పాఠశాలపై విద్యార్థుల ఆసక్తిని పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయుడు పాండియరాజన్ కృషి చేస్తున్నారు. దీని ప్రకారం, మేలూర్ న్యూ జనరేషన్ అగ్ని చిరగుకల్ గ్రామ సేవా కేంద్రాన్ని సంప్రదించి, ప్రభుత్వం అందించే స్కూల్ యూనిఫామ్‌తో పాటు కాన్వెంట్ పిల్లల మాదిరిగానే బనియన్ టీ-షర్టును కోరింది. దీని ప్రకారం 40 మంది పిల్లలకు గ్రీన్ కలర్ బనియన్, బ్లూ కలర్ లెగ్ షర్ట్ అందజేశారు. అగ్ని వింగ్స్ వ్యవస్థాపకుడు గోపాలకృష్ణన్ నేరుగా పాఠశాలకు తీసుకొచ్చి పిల్లలకు అందించారు. అనంతరం చిన్నారులకు కొత్త బట్టలు తొడిగించి



వారితో కలిసి ఫొటోలు దిగారు. అప్పుడు పిల్లలు సంతోషంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ టీచర్ లియోన్ కరోలిన్, కథా సంస్థ టీచర్ మహేశ్వరి, స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ సరళ, సభ్యులు మదన్ రాజ్, ఆదిత్యన్, సామాజిక కార్యకర్తలు ముల్లై, ఎస్ .జాక్, ఎ.శరవణన్, ము .తమిళ్ సెల్వన్ (ఎ) జాన్, న్యూ జనరేషన్ ఫైర్ వింగ్స్ విలేజ్ సర్వీస్ సెంటర్ మెల్లూరు ఎం.గోపీనాథ్ కూడా పాల్గొన్నారు.

# బిజెపి, ఆర్ఎస్ఎస్‌లతో అనేక రాష్ట్రాలలో అశాంతి

**గిండీ న్యూస్:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కోయిల్‌లోని దాతి జంక్షన్‌లో ఆమె విగ్రహానికి తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుందగై ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అలంకరించిన ఇందిరాగాంధీ చిత్రపటానికి కూడా ఆయన పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. తదనంతరం సెల్వపెరుందగై విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "యావత్ ప్రపంచాన్ని భారతదేశం వైపు చూసేలా చేసిన మహానేత, భారత జాతికి తలపండిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని కుమారి జిల్లాలో జరుపుకోవడం గర్వకారణం. ఉగ్రవాద నిర్మూలన కోసం ఎంతో పోరాడిన ఇందిరా గాంధీకి స్మరణార్థం, ఈరోజు ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ తీసుకున్నాం. కుమారి జిల్లా కాంగ్రెస్‌కు ఇది గుండెకాయ. ప్రభుత్వంలో వాటాలపై అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుంది. కాంగ్రెస్



ఒక జాతీయ పార్టీ. 2004 నుండి 2014 వరకు, మేము పాలనలో భాగస్వామ్యం చేసి, అధికారంలో సహకరించాము. ఇది కాంగ్రెస్ ఫార్ములా. గ్రామ కమిటీని ఏర్పాటు చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. అది మన ప్రధాన కర్తవ్యం.విజయ్ రాజకీయ పార్టీని ప్రారంభించడం అతని హక్కు. రాజ్యాంగ ప్రకారం ఎవరైనా పార్టీ లేదా ఉద్యమం ప్రారంభించవచ్చు," అని అన్నారు.

# కూటమికి వచ్చేవారు రూ.100 కోట్లు అడుగుతున్నారు



**అన్నా నగర్ న్యూస్:** తిరుచ్చి జిల్లా ఎ.డి.ఎం.కె. ఈరోజు ఉదయం క్షేత్రస్థాయి అధ్యయన సమావేశం జరిగింది. తిరుచ్చి జిల్లా ఎ.డి.ఎం.కె. కార్యదర్శి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎ.డి.ఎం.కె. మాజీ మంత్రులు డిండి శ్రీనివాసులు, తంగమణి, గోకుల ఇందిర పాల్గొన్నారు. సమావేశంలో మాజీ మంత్రి దిండిగల్ శ్రీనివాసన్ మాట్లాడుతూ.. అన్నాడీఎంకేపై అనేక కోణాల్లో దాడులు చేస్తున్నారని.. ఎడప్పాడి పళనిస్వామి ఒంటరి వ్యక్తిగా డీఎంకే పాలనలోని దుస్థితిని ఎత్తిచూపుతున్నారని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలో కొన్ని జిల్లాల్లో వర్గ విభేదాలు ఉన్నాయి.. ముందు దాన్ని చక్కదిద్దాలి.. ఆపరేషన్ చేస్తేనే మందు అనే పరిస్థితి ఉంది.. కూటమికి వచ్చే వారు 20 సీట్లు, రూ.50 అడుగుతున్నారు. రూ. 100 కోట్లు. పొత్తు నేను చూసుకుంటానని ఎడప్పాడి పళనిస్వామి చెప్పారని, మీరు పొత్తు గురించి మాట్లాడి చెడగొట్టవద్దని కూడా అన్నారు.డీఎంకే కూటమిలోకి వెళ్లేవారు గెలవరు.. ఎడప్పాడి పళనిస్వామి గెలుస్తారని అన్నారు.

With best compliments from
Rtn, J.S.K. Naidu
Proprietor
9840066772



NATIONAL INDUSTRIAL SECURITY AGENCY
Specialized in security services
The best & Reliable Security Services for
Institutions
Industries
Commercial Offices
Apartments
Bungalows
Hospitals
Banks
Bouncer Ceremonial Functions & Events



JSK SECURITY SERVICES (P) LTD
Specialized in investigation of
Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees



No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15

# ఈషా గ్రామోత్సవంలో గ్రామీణ క్రీడాకారులు



**అన్నా నగర్ న్యూస్:** ఇషా నిర్వహిస్తున్న '16వ ఈషా గ్రామోత్సవం' సందర్భంగా మొత్తం రూ. 55 లక్షల ప్రైజ్ మనీతో అంతర్ గ్రామ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రజల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఇషా ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ఇందులో గ్రామాల మధ్య వాలీబాల్, త్రోబాల్ పోటీలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం పోటీలు దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు మరియు పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో జరుగుతాయి. మొత్తం 5,000 జట్లు మరియు 43,144 మంది క్రీడాకారులు 162 వేదికలలో ప్రిలిమినరీ పోటీలలో పాల్గొంటారు. వీరిలో 10,311 మంది కుటుంబీకులు గ్రామాల్లో నివసించేవారు. తమిళనాడులో ప్రాథమిక క్లస్టర్ స్థాయి వాలీబాల్ మ్యాచ్‌లు 70 వేదికలలో మరియు త్రోబాల్ టోర్నమెంట్‌లు 24 వేదికలలో జరిగాయి. ఈ పోటీల్లో 6,000 గ్రామ పంచాయతీలకు చెందిన 30,000 గ్రామాల నుంచి వేలాది జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్‌లో 22,522 మంది పురుషులు మరియు త్రోబాల్‌లో 5,098 మంది మహిళలు పాల్గొన్నారు.

# విజయ్ మాల్యా, నీరవ్‌లను అప్పగించండి



**ఢిల్లీ :** బ్రెజిల్ వేదికగా జరుగుతున్న జీ20 సదస్సులో భాగంగా వివిధ దేశాల అధినేతలతో ప్రధాని మోదీ భేటీ అవుతున్నారు. ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను భారత్‌కు అప్పగించాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో జరిగిన సమావేశంలో మోదీ కోరారు. వారితో పాటు పన్ను ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొం టున్న మధ్యవర్తి సంజయ్ భండారీని కూడా రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తప్పుడు ఎల్‌వోయూలతో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018లో వెలుగుచూసింది. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తున్నాయి. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తుల్ని ఈడీ స్వాధీనం చేసుకుంది. 2018 డిసెంబర్‌లో నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. దీంతో అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు ఈ ఏడాది బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తనను భారత్‌కు అప్పగించే విషయాన్ని సవాలు చేస్తూ నీరవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అక్కడి కోర్టు కొట్టివేసింది. మరోవైపు విజయ్ మాల్యా భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేశాడు. ఈ కేసులో సీబీఐ ముంబయిలోని కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్ ప్రకారం లిక్కర్ కింగ్ విదేశాల్లో భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు పేర్కొంది. ఆ తర్వాత భారత్‌ను వీడి అతడు పారిపోయినట్లు తెలిపింది.

ఈ ఆర్థిక నేరగాళ్ల అప్పగింత విషయంలో బ్రిటన్ ప్రభుత్వం తొలినుంచి సానుకూల వ్యాఖ్యలే చేస్తోంది. వారిని అప్పగించేందుకు అక్కడి ప్రభుత్వం ఆదేశించినప్పటికీ.. కొన్ని న్యాయపరమైన అంశాల వల్ల ఈ ప్రక్రియ 'క్లిష్టతరం'గా మారుతోంది. నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలని తామూ కోరుకుంటు న్నామని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ గతంలోనే స్పష్టంచేశారు. భారత్ నుంచి ప్రతిభ గల వ్యక్తులు రావడానికి తామెప్పుడూ ఆహ్వానం పలుకుతామని, అదే సమయంలో తమ న్యాయవ్యవస్థను ఉపయోగించుకొని భారతీయ చట్టాల నుంచి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ స్వాగతించబోమని వ్యాఖ్యానించారు.

# రైళ్లకు కొత్త లుక్.. ఈ నెలాఖరుకు 1000 కొత్త జనరల్ బోగీలు



**దిల్లీ:** రైళ్లు కొత్త లుక్‌ను సంతరించుకుంటు న్నాయి. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు సేవలందిస్తోన్న రైళ్లకు కొత్త బోగీలు ఏర్పాటుపై రైల్వే శాఖ దృష్టిసారించింది. ఇందులో భాగంగా 370 రైళ్లకు 1000 కొత్త జనరల్ బోగీలను ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రక్రియ నవంబర్ నెలాఖరు నాటికి పూర్తవుతుందని రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ బోగీల ద్వారా రోజూ లక్ష మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చని పేర్కొంది. పలు రైళ్లకు ఇప్పటికే 583 జనరల్ కోచ్‌లను అమర్చగా.. మిగతా రైళ్లకు ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలోని అన్ని రైల్వే జోన్‌లు, డివిజన్లలో ఈ కోచ్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందని.. నవంబర్ నెలాఖరు నాటికి ఇది పూర్తవుతుందని రైల్వే బోర్డు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 2025లో హోలీ పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని తాము సన్నాహా లు ప్రారంభించామన్నారు. రాబోయే రెండేళ్లలో 10,000 నాన్-ఏసీ కోచ్‌లను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామని.. దీని ద్వారా ఎనిమిది లక్షల మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. లక్ష్యానికి అనుగుణంగా ఈ కోచ్‌ల తయారీ చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, కపుర్తలాలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీల్లో యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోందని పేర్కొంది. ఈ పదివేల నాన్ ఏసీ కోచ్‌లను ప్రయాణికులకు అధు నాతన సౌకర్యాలతో పాటు భద్రతా ప్రమాణాలతో రూపొందించినట్టు రైల్వే బోర్డు తెలిపింది.

# కాలుష్యం కట్టడికి కృత్రిమ వర్షమే మార్గం

**ఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతుంది. దట్టమైన పొగమంచు కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తుంది. ఈక్రమంలోనే వాయు కాలుష్య స్థాయిలను ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని దిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కోరారు. ఈమేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు మీడియాకు వెల్లడించారు. 'ఉత్తర భారతదేశాన్ని పొగమంచు కప్పేస్తుంది. దీనినుంచి విముక్తికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ. ప్రధాని మోదీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ, వారు పట్టించుకోవడం లేదు. కృత్రిమ వర్షంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి' అని రాయ్ పేర్కొన్నారు. మరోవైపు, దిల్లీ నగరాన్ని మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణి కులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించు కోవాలని ఎయిర్‌లైన్లు అడ్వైజరీలను జారీ చేస్తున్నాయి.




# దిల్లీ ఇంకా దేశ రాజధానిగా కొనసాగాలా..?



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దీనికితోడు పొగమంచు కప్పేయడంతో గాలి నాణ్యతా సూచీ అత్యంత తీవ్రస్థాయికి పడిపోయింది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో దిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. కాలుష్య నగరాల జాబితా గణాంకాలకు సంబంధించి ఓ టేబుల్‌ను పోస్ట్ చేసిన థరూర్.. "ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా దిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం ఢాకా (బంగ్లాదేశ్ రాజధాని)తో పోలిస్తే దిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితిని కొన్నేళ్లుగా చూస్తున్నా, కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. నవంబరు నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాస యోగ్యంగానే ఉండట్లేదు. మిగతా సమయాల్లోనూ అంతంతమాత్రంగానే జీవనం సాగించగలం. ఇలాంటి పరిణామాల మధ్య దిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా?" అని రాసుకొచ్చారు. మరోవైపు, దిల్లీ నగరాన్ని మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించు కోవాలని ఎయిర్‌లైన్లు అడ్వైజరీ జారీ చేస్తున్నాయి.

దిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టడంలో అలసత్వంపై దిల్లీ సర్కారును ధర్మాసనం నిలదీసింది. తమకు చెప్పకుండా ఆంక్షలు సడలించొద్దని ఆదేశించింది. ప్రస్తుతం దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో జీఆర్‌ఏపీ-4 లెవల్ ఆంక్షలు కొనసాగుతున్నాయి.

